క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో బుధవారం ఓ బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఎంపీటీసీ తలారి మరియా సతీష్, మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్ సహకారంతో చెక్కు మంజూరైనట్లు వారు తెలిపారు.

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాంపూర్, మిట్టాపల్లి సర్పంచులు, ఉప సర్పంచ్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల మందు..



సిరికొండ: మండల కేంద్రంతో పాటు న్యావనంది గ్రామంలో బుధవారం పశువైద్య సిబ్బంది గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. సిరికొండలో కార్యక్రమాన్ని సర్పంచ్ రాజారెడ్డి ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి బాబురావు, వెటర్నరి అసిస్టెంట్ చంద్రశేఖర్, సతీష్, రంజిత్, గొర్రెలు, మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

నియామకం..



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో శ్రీనివాస్‌రెడ్డిని సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. జిల్లా బాధ్యులు రవీందర్, భోజాగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి అభినందనదలు తెలిపారు.

విద్యార్థులకు అభ్యసన దీపికలు

నిజామాబాద్‌అర్బన్: పదో తరగతి విద్యార్థులకు అభ్యసన దీపికలు త్వరలో పంపిణీ చేయనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని గోదాంలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆయా పుస్తకాలను తీసుకెళ్లాలని డీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేందుకు ఈ పుస్తకాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

నిజామాబాద్‌సిటీ: నగరంలోని సాయిప్రియనగర్‌లో గల బంగారు మైసమ్మ ఆలయం 6వ వార్షికోత్సవ గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అర్బన్ ఎమ్మెల్యేకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తాను మెప్మా రిసోర్స్ పర్సన్లు సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్‌ల సమస్యలపై బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు స్వర్ణలత, బుజ్జక్క, ఆర్‌పీలు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరుచేయాలి

బాల్కొండ: తడి, పొడి చెత్తను వేరు చేయాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. ఇత్వార్‌పేట్‌లో స్వచ్ఛ మిషన్‌లో భాగంగా రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మాణం తప్పనిసరి అన్నారు. చెత్తను వేరుగా చేసి డంపింగ్ యార్డులో వేయాలన్నారు. చెత్తను ఎరువుగా తయారు చేసే విధానాన్ని వివరించారు. ప్రత్యేకాధికారి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్ సాయమ్మ, ఏపీవో ఇందిర, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులకు పీఆర్సీ ఇవ్వాలి

- తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్
- నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా



నగరంలోని విద్యుత్‌శాఖ జిల్లా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్–82 రాష్ట్ర కార్యదర్శి జాషువా అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామం సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిందేన్నారు. కార్మికులకు రావాల్సిన 29 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఖాళీలను భర్తీ చేయాలని, స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేస్తూ ఏపీఎస్‌ఈబీ రూల్స్ అమలు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే రూ.కోటి పాలసీ అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు శామంతి నవీన్, జిల్లా సెక్రెటరీ రామకృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అచ్చ మురళి, అంగారి నరేష్, రవి, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు బల్‌రాజ్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు జిల్లాపల్లి సురేష్, ఆర్మూర్ డివిజన్ సెక్రెటరీ గుంటి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు మోహన్, కార్మికులు పాల్గొన్నారు.

బీడీ పరిశ్రమ రక్షణ కోసం పోరాడుదాం

- ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు భూమేశ్వర్
- ధర్పల్లిలో జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు భూమేశ్వర్

ధర్పల్లి: బీడీ కార్మికుల ఉపాధి కాపాడి, బీడీ పరిశ్రమ రక్షణ కోసం పోరాడుదామని ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింత భూమేశ్వర్ పిలుపునిచ్చారు. ధర్పల్లి మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా స్వర్ణోత్సవ మహా సభలను నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు సూర్య శివాజీ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. మహా సభలకు రాష్ట్ర అధ్యక్షుడు భూమేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగించారు. దేశంలో కోటిన్నర మంది కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై ఆంక్షలు విధించి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. బీడీ కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరిత, యూనియన్ రాష్ట్ర నాయకులు కాజా మొయినుద్దీన్, శివకుమార్, రాజయ్య అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బాలయ్య, మురళి, పద్మ, సుప్రియ, కారల్ మార్క్స్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ప్రజా హక్కుల కోసమే ప్రజాపంథా పోరాటం





ధర్పల్లిలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ నాయకులు.. బోర్గాం (పి) గ్రామంలో..

ధర్పల్లి: ప్రజల హక్కుల కోసమే ప్రజాపంథా పోరాడుతుందని, ప్రజా ఉద్యమ పోరాటంలో ముఖ్యపాత్ర పోషించడమే పార్టీ లక్ష్యమని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయం కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ధర్పల్లిలో బుధవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. పార్టీ చేసే పోరాటాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. నాయకులు రమేష్, బాబన్న, సాయరెడ్డి, కిషోర్, అనీస్, కట్టరాములు, గంగమల్లు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరంలో..

ఖలీల్‌వాడి: నగరంలోని ఎన్‌ఆర్ భవన్ వద్ద బుధవారం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి (ఇన్‌చార్జి) వనమాల కృష్ణ జెండాను ఎగురవేసి, మాట్లాడారు. ప్రజాపంథాలో విప్లవోద్యమ నిర్మాణం చేయడమే అమరులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. నాయకులు యాదగిరి, వెంకన్న, నరేందర్, రవీందర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బోర్గాం(పి) గ్రామంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) గ్రామంలో ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాపంథా జెండాను జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా నాయకులు చంద్రపు సాయాగౌడ్ మాట్లాడుతూ.. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నా యకులు ముత్యాల నారాయణ, దాసరి బాలు,రమే ష్, రాధక్క, లలిత, మల్లక్క, శ్రీనివాస్, కృష్ణ, సా యిరెడ్డి, సాయిలు, రమేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



అర్గుల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో చంద్రమోహన్



మద్దుల్‌తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



నడిపల్లిలో సర్పంచ్‌కు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

జక్రాన్‌పల్లి: కంటి వెలుగు శిబిరానికి వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో చంద్రమోహన్ సిబ్బందికి సూచించారు. మండలంలోని అర్గుల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ.. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయాలని సిబ్బందికి సూచించారు. హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ సాయి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

నడిపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లిలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ కులాచారి సతీష్‌రావు ప్రారంభించారు. అనంతరం ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నడిపల్లి పంచాయతీ కార్యాలయంలో నెల రోజుల పాటు కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. ఎంపీవో నిట్టు కిషన్‌రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస, అప్తాల్మాజిస్ట్ సౌమ్య, సూపర్‌వైజర్ ఎలిజబెత్ రాణి, అనంతలక్ష్మి బారాణి, ఐకేపీ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: మండలంలోని మద్దుల్ తండాలో బుధవారం జెడ్పీటీసీ జగన్, ఎంపీపీ సారిక హనుమంతు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు వాడి, హొన్నాజీపేట్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వాడి గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంతో పాటు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు మహిపాల్, సర్పంచులు దేవేందర్ , భాగవ్వ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



సీపీ నాగరాజుకు స్వాగతం పలుకుతున్న పాఠశాల నిర్వాహకులు

నిజామాబాద్ సిటీ: విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలిని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సీపీ నాగరాజు పేర్కొన్నారు. నగరశివారులోని ఎస్‌ఎస్‌ఆర్ డిస్కవరీ స్కూల్ విద్యాదీప్‌డే బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని, చదువుల్లో రాణిస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించారు. పాఠశాల యాజమాని మారయ్యగౌడ్, సీఈవో హరితగౌడ్, ప్రిన్సిపల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్ల నిర్వహణ తీరుపై ఆగ్రహం



అంగన్‌వాడీలో వివరాలు తెలుసుకుంటున్న ఫుడ్ కమిషన్ చైర్మన్

బాల్కొండ: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాల రికార్డులు సక్రమంగా లేకపోవడంపై ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మెండోరా మండలం బుస్సాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులు, చిన్నారులకు అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన బియ్యం రాకపోతే ఎవరికి ఫిర్యాదు చేస్తున్నారని అడిగారు. సరైన సమాధానం రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బాల్కొండ మండలం కిసాన్‌నగర్ పీహెచ్‌సీని సందర్శించారు. ఆయన వెంట డీఆర్‌డీవో చందర్‌నాయక్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, డీఎస్‌వో చంద్రప్రకాశ్, ఎంఈవో రాజేశ్వర్, ఉప సర్పంచ్ గంగారెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాలకవర్గ సభ్యులు పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. 2023–24 సంవత్సరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల అంచనా బడ్జెట్ రూ.1773.90లక్షలు అని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లి గ్రామాలకు మిగులు బడ్జెట్ నుంచి రూ.12.05 లక్షలు, ప్రజా సౌకర్యాల కల్పనకు రూ. 9లక్షలు, వార్డుల వారీగా రూ.15.11 లక్షలు కేటాయించారు. బడ్జెట్ సమావేశం అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్, డీఈ భుమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మహమ్మారిని అరికట్టాలి



ధర్పల్లి: గ్రామాలు, పట్టణాల్లో గంజాయి మహమ్మారిని అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆ ధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిని అరికట్టడంలో విద్యాసంస్థలు, పోలీసు యంత్రాంగం విఫలమైందని పేర్కొన్నారు. అధికా రులు స్పందించి గంజాయి నిర్మూలనపై అవగాహ న సదస్సులు నిర్వహించాలని కోరారు. పీవైఎల్ రా ష్ట అధ్యక్షుడు సాయిరెడ్డి, పీడీఎస్‌యూ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు సంతోష్, నాయకులు భాస్కర్, రాము, సాయన్న పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం



ధర్పల్లి: ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సహకారంతో గ్రామీణ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బుధవారం గ్రంథాలయాన్ని జెడ్పీటీసీ సుమనారెడ్డి, ఎంపీపీ రమేష్‌నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ నిధులు రూ.30 లక్షల నిధులతో వేయనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సర్పంచ్ గుర్రం నరేష్, ఎంపీటీసీ బాపురావు, ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశమివ్వాలి

డిచ్‌పల్లి: రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశమివ్వాలని బీజేపీ రూరల్ ఇన్‌చార్జి కులచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నడిపల్లి, డిచ్‌పల్లి రైల్వేస్టేషన్, ఘన్‌పూర్, ఖిల్లా డిచ్‌పల్లి గ్రామాల్లో బుధవారం పార్టీ స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించారు. అంతకుముందు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా నిలిచిందన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కారుకు అవకాశమివ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎంపీపీ గద్దె భూమన్న, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ, నాయకులు చంద్రకాంత్, విఠల్, చౌకి లక్ష్మణ్, సురేష్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సొసైటీ డైరెక్టర్ మృతి



బట్టు కీర్యా (ఫైల్)

సిరికొండ: మండలంలోని గడ్డమీదితండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, తూంపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ బట్టు కీర్యా(52) అనారోగ్యంతో మృతి చెందినట్లు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బుధవారం తెలిపారు. మృతుడికి భార్య జాలీ, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉంది. కీర్యా అకాల మరణంపై బీఆర్‌ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,400	వెండి (కిలో)	69,200
22 క్యారెట్స్	53,000	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	25	క్యాప్సికం	35	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	20	40
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	20	40
దొండకాయ	25	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	35	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	8	15
వంకాయ	10	20	గోబిపువ్వు	12	25
పాలకూర	10	20	బీట్‌రూట్	15	30
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	70	90
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్–1– సార్– 10.30,1.30,4.30,7.30 10.20
స్క్రీన్–2– వినరో భాగ్యము విష్ణుకథ–10.50
యాంటీ–మేన్ అండ్ ది వాస్ (ఇంగ్లీష్)–1.40,10.30
షెహజాదా(హిందీ)–4.40,7.40
స్క్రీన్–3– వినరో భాగ్యము విష్ణు కథ–1.30, 7.40,10.30
యాంటీ–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –4.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– యాంటి–మేన్ అండ్ ది వాస్ (ఇంగ్లీష్) –10.50,4.50,7.40 ,10.30
యాంటీ–మేన్ అండ్ ది వాస్(తెలుగు) –1.40
స్క్రీన్–2 – సార్ –10.20,4.00,7.00,10.00
రైటర్ పద్మభూషన్–1.20
స్క్రీన్–3– షెహజాదా(హిందీ)–10.00,4.10 7.20,10.30
– సార్ –1.10
స్క్రీన్–4– వినరో భాగ్యము విష్ణు కథ –10.15 4.30,10.45
– పఠాన్ –హిందీ–1.15 7.30
దేవి సార్
నటరాజ్ యాంట్–మేన్ అండ్ ది వాస్ప్
లలితామహల్ వాల్తేరు వీరయ్య
శ్రీదేవి ధమాకా
విజయ్ వినరో భాగ్యము విష్ణు కథ

సంక్షిప్తం

ఘనంగా కవలల దినోత్సవం



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ కవలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 13 కవల జంటలను ప్రిన్సిపాల్ నర్సయ్య అభినందించారు. అలాగే పావెల్ జయంతి, ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ జెడ్పీటీసీ బొల్లెంక సుమలత మామా బొల్లెంక సాయన్న మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బుధవారం జెడ్పీటీసీ జగన్ పరామర్శించారు. వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్‌ఎస్ నాయకులు, సర్పంచ్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రుణాల పంపిణీ



నిజామాబాద్ సిటీ: నగరంలోని కెనారా బ్యాంక్(పాంగ్రా) శాఖ ఆధ్వర్యంలో బుధవారం రుణాల చెక్కుల పంపిణీ చేశారు. రీజినల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు రూ. 5కోట్ల రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. డివిజినల్ మేనేజర్ నికోంజు, ఛీఫ్ మేనేజర్ తనీష్, మేనేజర్లు మట్టి శ్రీనివాస్, ప్రవీణ్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఖలీల్‌వాడీ: నగరంలోని నుస్రత్ నగర్ శివారులోగల ఒర్రె వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సాయినాథ్ బుధవారం తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటాయన్నారు. మృతుడు వారంరోజుల క్రితం మృతిచెంది ఉంటాడని, దీంతో శవం కుళ్లిపోయిందన్నారు. మృతుడు ఆరంజ్ కలర్ ఫుల్ షర్ట్ ధరించి, ప్యాంటు లేకుండా ఉన్నాడన్నారు. స్థానికుడు సయ్యద్ రఫీయోద్దిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 5వ టౌన్ పోలీస్ స్టేషన్‌ను, 8712659844ను సంప్రదించాలన్నారు.